క్లుప్తంగా

ఎస్పీ ఆకస్మిక తనిఖీ



అల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ ఆరిఫ్ హఫీజ్

అల్లూరు: స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సాధారణ పరిశీలనలో భాగంగా పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. సిబ్బంది సంఖ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ఆరా తీశారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ యంత్రాంగం అంతా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్పీ వెంట కావలి డీఎస్పీ వెంకటరమణ, కావలి రూరల్ సీఐ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఏఎస్పీ



నామినేషన్ కేంద్రంలో సూచనలిస్తున్న జిల్లా ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు

ఉదయగిరి: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఉదయగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని శనివారం జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పీ సీహెచ్ శ్రీనివాసరావు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నామినేషన్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలో వాహనాలు వదలి లోపలి రావాలన్నారు. నలుగురుకు మాత్రమే ప్రవేశం ఉంటుందన్నారు. ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు వేసి అధికారులకు సహకరించాలన్నారు. ఆయన వెంట ఆర్‌ఓ ప్రేమకుమార్, ఏఈఆర్వో నెహ్రూబాబు, సీఐ ఆరిఫ్, ఎస్సై ఇంద్రసేనారెడ్డి ఉన్నారు.

వంద కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీ చేరిన వారిని కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

సంగం: మండలంలోని పడమటిపాళెంలో టీడీపీకి చెందిన సుమారు 100 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో చేరారు. శనివారం రాత్రి పడమటిపాళెంకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి జెడ్పీటీసీ రావుల లక్ష్మీప్రసాద్‌గౌడ్ ఘన స్వాగతం పలికారు. రావుల ప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో 35 కుటుంబాలు, గూడూరు కృష్ణారెడ్డి, సుభాషణమ్మ సమక్షంలో మరో 35 కుటుంబాలు చేరగా, పందిళ్లపల్లి శివప్రతాప్‌రెడ్డి, అశోక్‌గౌడ్, అంతటి బాబులు, పర్వతాల మధుసూదన్, ఉదయగిరి చంద్రశేఖర్, పెనుబర్తి సాయి, తాళ్ల మాధవ్, చుక్కాని మల్లికార్జున, శ్రీధర్‌గౌడ్, మధుసూదన్ గౌడ్‌తో సహా మరో 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి, కోలగట్ల మాజీ సర్పంచ్ ఏటూరు సుధాకర్‌రెడ్డి, పందిళపల్లి శివకుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకోవాలి



ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అనుమసముద్రంపేట: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు విరివిగా కొనసాగాలంటే మళ్లీ మనమంతా కష్టపడి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. శనివారం మండలంలోని పెద్ద బ్బీపురంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఏ గడపకు వెళ్లిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకునేందుకు నెల్లూరు ఎంపీ అభ్యర్థి వీ విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధం అంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జేసీఎస్ కన్వీనర్ పులిమి రమేష్‌రెడ్డి, సూరా శ్రీనివాసుల రెడ్డి, తిరుమలనాయుడు, వెంకటరమణ, ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఊరూరా జైత్రయాత్ర

- అడుగడుగునా ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ప్రజాదరణ
- మండుటెండలు కూడా లెక్క చేయకుండా హాజరవుతున్న ప్రజలు
- టీడీపీ కూటమి ప్రచారానికి జనం ముఖం చాటేత



భారీ గజమాలతో సత్కరిస్తున్న కావలి పాతూరు ప్రజలు

కావలి: కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కావలి చరిత్రలో కనీవినీ ఎరుగుని రీతిలో నియోజకవర్గంలో ఏ ప్రాంతానికి వెళ్లినా అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి అభిమానాన్ని చాటుకుంటున్నారు. నందెమ్మపురంలో వేలాది మంది అభిమానుల మధ్య ఎన్నికల ప్రచారం ప్రారంభించిన రోజు నుంచి ప్రతి చోటా ఒకే తరహాలో జనాదరణ లభిస్తోంది. ఎమ్మెల్యే పుట్టి పెరిగిన కావలి పాతూరులో నిర్వహించిన ప్రచారం పట్టణ చరిత్రలోనే రికార్డు సృష్టించింది. వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు, సాధారణ ప్రజలు క్రేన్‌ల ద్వారా గజమాలలతో స్వాగతం పలికారు. ఏకంగా జేసీబీలు వినియోగించి పూల వర్షం కురిపించారు. మహిళలు ప్రతిచోటా మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆశీర్వదించారు. దీంతో ప్రచారం అనుకున్న సమయం కన్నా ఆలస్యంగా ముందుకు సాగింది. దీంతో చాలా చోట్ల అభిమానులు గంటల తరబడి ఎమ్మెల్యే కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. పలు వార్డులో రాత్రి 10.30 గంటల వరకు కూడా ఎమ్మెల్యే కోసం మహిళలు, యువత ఓపిగ్గా వేచి ఉండి స్వాగతించారు. బోగోలు మేజర్ పంచాయతీలో శనివారం నిర్వహించిన ప్రచారానికి కూడా జనం భారీగా తరలివచ్చారు. బోగోలు వీధులన్నీ ఇసుక వేస్తే రాలనంతగా జనంతో నిండిపోయాయి.

టీడీపీ ప్రచారానికి డబ్బులిస్తామన్నా ముఖం చాటేత

ఎమ్మెల్యే ప్రచారానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి టీడీపీ నాయకులకు కంటి మీద కునుకు రావడం లేదు. ప్రచారానికి వస్తే ఒక్కొక్కరికి రూ.500 ఇస్తామన్నా మనకు ఎందుకు రావడం లేదంటూ కావ్య గుమాస్తాలు హైరానా పడుతున్నారు. కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పదేళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉండడం, గడిచిన ఐదేళ్లలో కావలి రూపురేఖలు మార్చేలా కష్టపడి ఫలితాలు సాధించడంతో ఈ దఫా ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదిస్తున్నారు. ఎక్కడికి వెళ్లినా వేలాదిగా తరలివచ్చి అభిమానం చాటుకుంటున్నారు. టీడీపీ తరపున పోటీ చేస్తున్న కావ్య కృష్ణారెడ్డికి ఇందుకు పూర్తిగా వ్యతిరేకమైన పరిస్థితి. కావ్య స్థానికేతుడు కావడం, ఆయన వైఖరి, ప్రచార శైలి ఆది నుంచి వివాదాస్పదంగా ఉండడంతో టీడీపీ శ్రేణులే ఛీకొడుతున్నారు. అక్రమ క్వారీలతో అన్నవరంలో సాగించిన దోపిడీ, కావ్య కారణంగా కుటుంబాలకు కుటుంబాలే ఊరొదిలి వెళ్లిన ఘటనలు తెలుసుకున్న ప్రజలు కావ్యను అంతర్గతంగా ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తున్నారు. కావ్య సోషల్ మీడియా టీం కూడా ఫేక్ సిమ్ కార్డులతో మహిళలను కూడా కించపరిచేలా పోస్టులు పెడుతుండడం, తదితర కారణాలతో కావ్య ప్రచారానికి వస్తున్నారంటేనే జనాలు తలుపులు వేసుకునే పరిస్థితి నెలకొంది.

బ్రహ్మరథం పట్టిన బోగోలు

- కిక్కిరిసిన వీధులు, హోరెత్తించిన జైజగన్ నినాదాలు



బిట్రగుంట: ప్రచారానికి తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలతో కిటకిటలాడుతున్న వీధులు

బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మండుటెండలు కూడా లెక్క చేయకుండా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు గజమాలలతో స్వాగతం పలికి పూలవర్షంతో ఆహ్వానించారు. మహిళలు అడుగడుగున మంగళహారతులతో స్వాగతించి ఆశీస్సులు అందించారు. ఎమ్మెల్యేతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు, సంక్షేమ పథకాలతో ఐదేళ్లు తమకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపేందుకు వచ్చిన లబ్ధిదారులతో వీధులన్నీ కిటకిటలాడాయి. బోగోలు ప్రధాన కూడలి, బేతనీయపేట, ఎస్సీ కాలనీ, యాదవపాళెం, కొండుసింగ్ వీధి, మార్కెట్‌వీధి, రాజావీధి, ఆంటోనివారి వీధి, బృందావనం కాలనీ, చెంచులక్ష్మీపురం, అక్కరాజువారి కండ్రిగలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించగా ప్రతి చోటా ప్రజలు బ్రహ్మరథం పట్టి ఆత్మీయంగా స్వాగతం పలికారు. జైజగన్, హ్యాట్రిక్ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి అంటూ నినాదాలతో హోరెత్తించారు. అడుగడుగునా ప్రజాదరణతో ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రచారం ఆద్యంతం జైత్రయాత్రలా సాగింది.

జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి

- ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ

చేజర్ల: రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పేదల సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కోటితీర్థంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన పేదలందరికీ కుల మతాలకతీతంగా, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. భవిష్యత్ తరాల బాగు కోసం మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, జేసీఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్ రెడ్డి, ఆత్మకూరు ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గోతం వెంకటసుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, పి రామమనోహర్‌రెడ్డి, రాంబాబు, రఘురామిరెడ్డి, కే వెంకటరెడ్డి, ఏ వెంకటరెడ్డి, చంద్రశేఖరయ్య, పెంచలరెడ్డి, రఫి, వెంకటేశ్వర్లు నాయుడు, ఆవుల వెంకటేశ్వర్లు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించండి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

దుత్తలూరు: పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి ఓటర్లను కోరారు. శనివారం మండలంలోని బోడవారిపల్లి పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను డీబీటీ పద్ధతిలో నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓట్లేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామిరెడ్డి కొండారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మండ్ల శివ, దుత్తలూరు ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, నాయకులు ఎల్‌పీ కొండారెడ్డి, బంకా ప్రసాద్, బంకా వెంగళ్‌రెడ్డి, రామిరెడ్డి కొండారెడ్డి, వల్లూరి వెంకటరెడ్డి, అన్నంరెడ్డి వెంకటేశ్వర్లు, దేవరపాటి సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రభుత్వానికి మద్దతు తెలపండి

- ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

జలదంకి: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని వైఎస్సార్ సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోరారు. జమ్మలపాళెంలోని రైస్‌మిల్లులో కావలి రైస్‌మిల్లర్ల సంఘ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నేత ఈతముక్కల బాలమురళీరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మేకపాటి మాట్లాడారు. పల్లెల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు చూపిస్తున్న ఆదరణ చూస్తుంటే వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. చంద్రబాబు పాలనలో ప్రజలకు ఏమి మంచి చేశారో చెప్పుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఇప్పుడు కూటమి పేరుతో అబద్ధపు, బూటకపు హామీలతో ప్రజల వద్దకు వస్తున్నాడని, అతని మాటలను నమ్మి మోసపోవద్దని వివరించారు. వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, స్థానిక సర్పంచ్ బుర్రి శ్రీవేణి, నాయకులు రావి ప్రసాద్‌నాయుడు, వంటేరు రామచంద్రారెడ్డి, గుర్రం జగ్గయ్య, పులింబాబుల్‌రెడ్డి, కాకాని మహదేవ, యనమల ప్రసాద్, వైఎస్సార్‌సీపీ అభిమానులు పాల్గొన్నారు.

నేడు కార్యకర్తలతో సమావేశం

సోమశిల: అనంతసాగరంలో ఆదివారం నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మండల స్థాయి వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ రాపూరు వెంకటసుబ్బారెడ్డి, సీనియర్ నేత ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ తెలిపారు. సాయంత్రం 4 గంటలకు అనంతసాగరంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి హాజరవుతారని, ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

విక్రమ్‌రెడ్డి ప్రచారం నేడు

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 6, 10, 17 వార్డుల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి టెక్కేమిట్ట ప్రాంతం నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రచారం పెద్ద మసీదు, బ్రాహ్మణవీధి, చల్లావీధి, కాపు వీధుల మీదుగా సాగనున్నట్లు తెలిపారు. పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొనాలన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



పార్టీలో చేరిన గణేశ్వరపురం టీడీపీ కార్యకర్తలు

వరికుంటపాడు: మండలంలోని గణేశ్వరపురం పంచాయతీలో టీడీపీకి షాక్ తగిలింది.టీడీపీ నుంచి పలువురు నేతలు, కార్యకర్తలు శనివారం బ్రాహ్మణపల్లిలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. రాజారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో బోనముక్కల వెంకటేశ్వరరెడ్డి, మేడం కోటిరెడ్డి, బోనముక్కల విష్ణువర్ధన్‌రెడ్డి, కంచుపాటి బెంజిమెన్, మానం శివ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎం.తిరుపతినాయుడు, సిద్దయ్య, మూలే వీరారెడ్డి, బీవీ నారాయణరెడ్డి, బొమ్ము వెంకటయ్య, మానం పోలయ్య, సర్పంచ్ తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

మహిళా సంక్షేమం జగనన్నకే సాధ్యం



బొటికర్లపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆత్మకూరురూరల్: మహిళల సంక్షేమంతో పాటు మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండలంలోని పడకండ్ల, బొటికర్లపాడు, గండ్లవీడు, యర్రబల్లి గ్రామాల్లో శనివారం ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకూరు జెడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మీ, మండల జేసీఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, వైస్ ఎంపీపీ ప్రమీల, సొసైటీ అధ్యక్షుడు సానా వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ మాలేపాటి సతీష్, బొలిగర్ల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు కొల్లి దొరస్వామి నాయుడు, శ్రీనివాసులు రెడ్డి, రమేష్, నాయబ్, ప్రసాద్, దాడి శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: త్వరలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన పలువురు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. పట్టణంలోని 17, 18 వార్డుల పరిధిలోని వందూరుగుంట, ఏసీఎస్ఆర్‌కాలనీ, జమ్మిపాళెం తదితర ప్రాంతాలకు చెందిన వంద కుటుంబాలు శనివారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని కలిసి ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగకుండా అందరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, పార్టీ యువ నాయకులు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, పూనూరు రమేష్ రెడ్డి, ముజీబ్, కౌన్సిలర్ కామాక్షయ్యనాయుడు, 18వ వార్డుకు చెందిన గోవిందమ్మ, పెద్దయ్య, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మాజీ మండల కన్వీనర్ వైఎస్సార్‌సీపీలో చేరిక



జయరామిరెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాజమోహన్‌రెడ్డి, రాజగోపాల్ రెడ్డి

కలిగిరి: కలిగిరి మండలం టీడీపీ మాజీ కన్వీనర్ చాగంటి జయరామిరెడ్డి శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి జయరామిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువా కప్పి ఆహ్వానించారు. జయరామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. తమ కృష్ణారెడ్డిపాళెం పంచాయతీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో పార్టీలో చేరుతున్నామన్నారు. నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఉదయగిరి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, కేడీపాడు పీఏసీఎస్ చైర్మన్ ములకా శ్రీనివాసులురెడ్డి, స్థానిక నాయకులు ఆర్. లక్ష్మీనారాయణరెడ్డి, సీహెచ్ నరసింహారెడ్డి, పి. కొండారెడ్డి, ఎం. శ్రీనివాసులు, వెంగళరెడ్డి, జనార్దన్‌రెడ్డి, యాదగిరి, మల్లికార్జున్‌రెడ్డి, వాసు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన ముస్లింలు



ఉదయగిరి: మండలంలోని వెంగళరావునగర్‌లో టీడీపీకి చెందిన 20 ముస్లిం కుటుంబాలు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి వారికి పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ ముస్లిం వ్యతిరేక పార్టీ అయిన బీజేపీతో టీడీపీ పొత్తు పెట్టుకోవడాన్ని ఖండించారు. మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మరిది చంద్రబాబును గెలిపించేందుకు వదిన, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తాము అధికారంలోకి వస్తే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింలకు కల్పించిన 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పడం బాధ కలిగిస్తుందన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి అందులో ఉన్న ముస్లిం కుటుంబాలు ఈ రోజు వైఎస్సార్‌సీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. టీడీపీ నుంచి పార్టీలో చేరిన ముఖ్య నేతలు ఎస్‌కే ఖాదర్‌బాషా, హనీఫ్, ఉమర్, ఖాజాహుస్సేన్, అహ్మద్‌బాషా ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జి.ఓబులరెడ్డి, జెడ్పీటీసీ మోదే రామాంజనేయులు, నేతలు మూలే వినయరెడ్డి, అక్కి భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురువారెడ్డి, అల్లూరు రాజు తదితరులు ఉన్నారు.

ప్రతి హామీని నెరవేర్చిన సీఎం జగన్

- మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి

మర్రిపాడు : పేదరికమే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగించారని నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఖాదర్‌పూర్‌లో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాట తప్పిందని, ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాలుగు విడతల్లో రుణమాఫీ చేసి వారి ఖాతాల్లో నగదు జమ చేశారన్నారు. మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి, ఆసరా, చేయూత పథకాల ద్వారా కోట్లాది రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశారన్నారు. సంక్షేమ ప్రభుత్వాన్ని ఎదుర్కొనలేక చంద్రబాబు పవన్‌కళ్యాణ్ బీజేపీతో జతకట్టి మరోసారి మోసపూరిత వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారని, వారి మాటలు ఎవరూ నమ్మవద్దన్నారు. అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత ప్రభుత్వ పాలన మధ్య తేడాలను ప్రజలకు వివరించారు. 2014 ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం పొదుపు మహిళలకు, రైతులకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ వాటిని అమలు చేయలేదన్నారు. ఇవే కాకుండా మరో 600కు పైగా హామీలిచ్చిందన్నారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, జేసీఎస్ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ నాయుడు హజరత్‌రెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్‌రెడ్డి, కొండ్రెడ్డి రమణారెడ్డి, బారెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ అన్నవరపు కృష్ణారెడ్డి, రైతు సంఘం నాయకుడు వెంకటసుబ్బారెడ్డి, వైస్ సర్పంచ్ రవీంద్రరెడ్డి, చెన్ను వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్ బొర్రా వెంకటేశ్వర్లురెడ్డి, రామకృష్ణారెడ్డి ఉన్నారు.

బలవంతంగా కండువా కప్పడం సరికాదు



వెంకటేశ్వర్లుతో వైఎస్సార్‌సీపీ నేతలు

ఆత్మకూరు: ప్రచారం చేసుకుంటూ తన దుకాణానికి వచ్చి టీడీపీ నేతలు నాతో మాట్లాడుతూ మెడలో కండువా వేసి ఫొటో తీసుకున్నారని, ఇది సరికాదని వైఎస్సార్ వీరాభిమాని వాళిలి వెంకటేశ్వర్లు మండిపడ్డారు. పట్టణంలోని బైపాస్‌రోడ్డులో వీవీటైలర్స్ నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు వైఎస్సార్‌కు, జగనన్నకు వీరాభిమాని. శనివారం ప్రచారం నిర్వహిస్తూ టీడీపీ నేతలు వెంకటేశ్వర్లు టైలరింగ్ దుకాణంలోకి వెళ్లి ఓట్లు వేయాలని కరపత్రాలు అందజేస్తూ అతని మెడలో టీడీపీ కండువా వేశారు. వెంటనే ఫొటో సైతం తీసి పలు వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేశారు. ఈ విషయం తెలుసుకుని వెంకటేశ్వర్లు టీడీపీ నేతలపై మండిపడ్డారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి చేరుకుని పార్టీ నాయకులతో కలిసి తాను ఎప్పటికీ విక్రమన్న సైనికుడిగా, జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి అయ్యేందుకు ముమ్మర ప్రచారం నిర్వహిస్తానని తెలిపారు.